17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,16 డిశంబర్ 2023


## ఆదిత్య డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములు వర్ధంతి



**కాకినాడ,మేజర్న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 73వ వర్ధంతి , శ్రీ పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలియజేశారు. ఉక్కు మనిషి, బార్డోలి సత్యాగ్రహ వీరుడు , భారత మాజీ ఉప ప్రధాని భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ , ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారికి ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మహాత్ముల చిత్రపటాలకు పూలమాలలు వేసి మౌనం పాటించారు. తదుపరి డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కర్తవ్య దీక్ష కు, క్రమశిక్షణకు మారుపేరైన మహాత్ముల జీవిత చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలని, సంస్థానాల విలీకరణలో ఖ్యాతి గాంచిన వీరుడు ఒకరైతే, రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను లెక్కచేయని మహాత్ముడు మరొకరిని గుర్తు చేశారు.కృషితో సాధన చేస్తే ఏదైనా సాధించగలమని నిరూపించిన మహానుభావులను స్మరించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు ,దివాకర రావు , అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అమలాపురంలో 15వ జీవీ మాల్ ప్రారంభం







అమలాపురం, మేజర్న్యూస్ : పట్టణం గడియార స్తంభం సెంటర్లో నూతనంగా ఏర్పాటుచేసిన జీవీ మాల్లో సినీనటి మీనాక్షి చౌదరి సందడి చేశారు. మేళ తాళాలు, బ్యాండ్వాయిద్యాలు,వేదమంత్రాలనడుమ అమలాపురం లో ఏర్పాటు చేసిన 15వ జీవీ మాల్ను ఎంతో అట్ట హాసంగా శుక్రవారం ఆమె ప్రారంభించారు. పురుషులు, మహిళలు, చిన్నపిల్లల కోసం విడివిడిగా ఏర్పాటు చేసిన మాల్స్ను సందర్శించారు. మొత్తం నాలుగు ఫ్లోర్లో ఏర్పాటుచేసిన మాల్స్లో తిరిగి ఆమె సందడి చేశారు. ఈ సందర్భంగా స్థానిక పాత్రికేయులతో సినీనటి మీనాక్షి చౌదరి మాట్లాడారు. కోనసీమ అందాలకు పెట్టింది పేరని, అటువంటి అమలాపురంలో ఏర్పాటు చేసిన జీవీ మాల్ను ప్రారంభించేందుకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమలాపురంలో 15వ జీవీ మాల్ను ప్రారంభించడంప్రజలకుఎంతోశుభదాయకమ న్నారు. అతి తక్కువ ధరలకు క్వాలిటీ బట్టలను అందించే ఏకైక షాపింగ్ మాల్ జీవీ మాల్ అని కొనియాడారు. ప్రజలంతా జీవీ మాల్ ను ఆదరించాలని సూచించారు. సినిమా ఇండస్ట్రీ విషయానికి వస్తే తెలుగులో గుంటూరు కారం సినిమాలో హీరోహిన్గానటిచడం జరిగిందన్నారు. ఈసినిమా 2024 జనవరిలో విడుదలవుతుందని, ప్రేక్షకులంతా ఆదరించాలని కోరారు.అలాగే త్వరలో మరో తెలుగు సినిమాలో నటించే అవకాశం కూడా దొరికిందన్నారు. వరుణ్ తేజ హీరోగా నటించే ఈ చిత్రంలో హీరోహిన్ నటించనున్నానన్నారు. జీవీ మాల్ అధినేత మాట్లాడుతూ కోనసీమలోని ప్రజలు ఎంతో మంచిగా ఆదరిస్తారని, అందువల్ల ఈ కోనసీమలో జీవీ మాల్ ఏర్పాటు చేయాలని ఎన్నో కలలు కన్నమన్నారు. అది నేటికి సాధ్యమైందని చెప్పారు. అమలాపురంలో 15వ జీవీ మాల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మూడు రాష్ట్రాల్లో ఈషాపింగ్మాల్స్ నడుస్తున్నాయన్నా రు. ప్రజల కూడా అదే రీతిలో ఆదరించడం ఎంతో గర్వకారణమన్నారు.జిల్లా కలెక్టర్ హిమాన్సుశుక్లా మాట్లాడుతూ జిల్లాకు కేంద్ర బిందువైన అమలాపురంలో పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. నూతనంగా నెలకొల్పిన జీవీ మాల్లో 300 మందికిఉపాధిదొరికిందన్నారు. మహిళలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగానే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కొండేటి చిట్టిబాబు, పొన్నాడ సతీష్ కుమార్, తోట త్రిమూర్తులు, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, చెల్లుబోయిన శ్రీనివాసరావు, తహశీల్దార్ పరమట శ్రీపల్లవి, సీనియర్ పాత్రికేయులు మండేల బాబి, కమిషనర్నాయుడు,మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు, చింతా శంకరమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వేకి చెందిన భూ సర్వే, స్టోన్ ప్లాంటేషన్, గ్రౌండ్ ట్రూ థింగ్ పనులు వేగవంతం చేయాలి

- 4వ దశ లక్ష్యాలను సాధించడానికి ప్రణాళిక ప్రకారం పూర్తి చెయ్యాలి
- సీసీ ఎల్ ఏ మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చెయ్యాలి
- జేకేసీ అర్జీలకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వండి –జేసీ తేజ్ భరత్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో చేపడుతున్న రీ సర్వే పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చెయ్యడం పై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ ఆదేశించారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో సర్వే శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, జిల్లాలో రీ సర్వే పనులకు చెంది మరమ్మతులకు గురి అయిన 14 డ్రోన్స్ బదులు పనులను వేగవంతం 10 డ్రోన్స్ అవసరం ఉన్న దృష్ట్యా ఆ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మరో 10 గ్రామాలకు సంబంధించి సరిహద్దు రాళ్ళు ను జిల్లాకు పంపించడం జరిగిందని, అందుకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. రి సర్వే స్టోన్ ప్లాంటేషన్ 3వ ఫేజ్ నందు 100 గ్రామాలకు గాను 58 గ్రామాలకు రాళ్ళు సరఫరా చేశారన్నారు. ఇప్పటి వరకు 25 గ్రామాలు స్టోన్ ప్లాంటేషన్ పూర్తి చేసి ఉన్నారు . మిగిలిన 33 గ్రామాలకు జనవరి 15 నాటికి పూర్తి చెయ్యాలని ఆదేశించారు. మరో 10 గ్రామాలలో చేపట్టవలసి ఉన్న వాటికి చెందిన సరిహద్దు రాళ్ళు సరఫరా చేశారన్నారు. ఎఫ్–లైన్స్ ,పట్టా సబ్ డివిజన్ మరియు ఆన్లైన్ సబ్ డివిజన్ పెండింగ్ మీద రివ్యూ చేసి పెండింగ్ వాటిని ఎస్ ఎల్ ఏ లోపు పూర్తి చేయలన్నారు. రీ సర్వే లో భాగంగా ఇస్తున్న జాయింట్ ఎల్ పి ఎమ్ ఎస్ మీద సిసీఎల్ఏ వారు ఇచ్చిన ఆదేశములను గ్రామ మరియు మండల సర్వేయర్లకు తగు సూచనలు చేయటం జరిగిందన్నారు. సర్వే కి సంబందించిన జగనన్న కు చెపుదాం అర్జీ లను త్వరితగతిన పూర్తి చేయవలన్నారు. నాల్గోవ దశ గ్రౌండ్ ట్రూథింగ్ జరుగుతున 46 గ్రామాలకు చెందిన పురోగతిపై పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో సహాయ సంచాలకులు సర్వే శ్రీమతి ఎమ్. జ్యోషి, డివిజన్ మండల సర్వేయర్స్ పాల్గొన్నారు.

## గుడ్ సీడ్ ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్తలగుప్తం మండలం జగ్గరాయపేటలో గుడ్ సీడ్ ఫౌండేషన్ అధినేత కుంచే రమణారావు ఆధ్వర్యంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ మూడవ వరసకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమణారావు బర్తడే సందర్భంగా సుమారు 400 మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం రమణరావు వికలాంగులకు ట్రై సైకిల్లు మహిళలకు కుట్టు మిషన్లు అందించి వివిధ రంగాల్లో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థ నాయకులకు ఘనంగా సన్మానించి మెమొంటో అందించారు. కోనసీమ జిల్లాల్లో మమత స్వచ్ఛంద సేవా సమితి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయుచున్న కోరుకొండ జాన్ను అమలాపురం ఆర్డీవో సమక్షంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ అధినేత కుంచే రమణారావు వారి కుటుంబ సభ్యులు సన్మానించి మెమొంటో అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సామాజికవేత్త పచ్చిమాల బాబ్జి, ములపర్తి రామకృష్ణ, గిడ్ల గోపి, దాకే శ్రీనివాసరావు, నేరేడుమిల్లి రాజేష్, రామా బాయ్ మహిళా శక్తి సంఘం సభ్యుల బృందం పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవతరణ కోసం చేసిన త్యాగం మరువలేనిది - దవులూరి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన త్యాగం మరువలేనిదని, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ మరియు పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి దవులూరి దొరబాబు పేర్కొన్నారు. శుక్రవారం పెద్దాపురం పట్టణంలోని స్థానిక సినిమా సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మున్సిపల్ ఛైర్పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ వైస్ఛైర్పర్సన్ కనకాల మహాలక్ష్మి ల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దవులూరి దొరబాబు పాల్గొని పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోకేడ అప్పారావు, ఆకుల బాపూజీ, త్సలికి సత్యభాస్కరరావు, తాటికొండ వెంకటలక్ష్మీ పెదకాపు, ఆరెళ్ళ వీర్రాఘవ, షేక్ రఫి, వైసిపి నాయకులు బొబ్బిలి హరిబాబు, చింతా శ్రీనివాసరావు, ముమ్మన ప్రకాశరావు, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ జె.సురేంద్ర ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ వైస్ఛైర్పర్సన్ కనకాల మహాలక్ష్మి, పలువరు కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, ఆర్వో చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాదిత కుటుంబాన్ని అన్నీవిధాలుగా ఆదుకుంటాం



- ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయాన్ని అందిస్తాం...
- పరామర్శించిన వై.సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు

**వి.ఆర్. పురం, మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా మంటలు చెలరేగి సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ముత్యాల వెంకటేశ్వర్లు, కుటుంబాన్ని శుక్రవారం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, పరామర్శించి ఆవేదన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా బాధితులు ముత్యాల వెంకటేశ్వర్లు,ముత్యాల నాగ మల్లికార్జునరావుతో, మాట్లాడారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఆనంతబాబు,ఎమ్మెల్యే ధనలక్ష్మి, సహాయ సహకారాలతో రాష్ట్ర ప్రభుత్వం, ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం బాధిత కుటుంబం సబ్యులతో మాట్లాడి ఎంతవరకు నష్టం సంబంధించింది,ఏమేమి కోల్పోయారని,స్వయంగా ఆయన వారితో మాట్లాడి అడిగితెలుసుకున్నారు.లక్ష రూపాయల నగదుతో పాటు, సుమారు 4లక్షల రూపాయల విలువ చేసే బంగారు ఆభరణాలు కోల్పోయామని,వారు వివరించారు.కట్టుబట్టలతో మిగిలామని,సర్వం కోల్పోయామని నాయకుల ముందు బోరున విలపించారు.బాధిత కుటుంబానికి ముందస్తుగా నిత్యావసర సరుకులు రెండు బరకాలు(తార్బల్స్)అందిచారు. ఈకార్యక్రమంలో వై.సి.పి.నాయకులు ముత్యాల గౌతమ్, ప్రభాకర్, కమ్మ చిచ్చువెంకటేశ్వర్లు, బోర్ర రాంబాబు,నాళ్లరపు లక్ష్మణరావు, బాదిత కుటుంబాన్ని ఓదార్చారు.లిఅగస్మాత్తుగా మంటలు ఇల్లు దగ్ధంలి అగస్మాత్తుగా ఎగిసిన అగ్నిప్రమాదంలో సంఘటనా స్థలానికి వరరామచంద్రాపురం స్థానిక ఎస్సై వెంకటేష్, ఇబ్బందితో చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో భారీ ఆస్తినష్టం జరుదని,సర్వం కోల్పోయారని కట్టుబట్టలతో నిలువ నీడలేకుండా పోయిందని, వాపోయారు.

# అంగన్వాడీల నాల్గవ రోజు సమ్మె నిరసన ఉధృతం

- నల్ల చీరలు ధరించి నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడీలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం లోని అన్ని గ్రామాల్లో అంగన్వాడి సెంటర్ల తాళాలు బద్దలు కొట్టి పంచాయతీ కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు అంగన్వాడీ కేంద్రాల్లోకి చొరపడటంపై డిసెంబర్ 15వ తేదీ శుక్రవారం పెరవలి తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న పెరవలి మండల అంగన్వాడీ టీచర్లు ఆయాలు తీవ్ర ఆగ్రహావేషాలు వ్యక్తం చేస్తూ నల్ల చీరలు ధరించి నాల్గవ రోజు సమ్మెలో పాల్గొని నిరసన తెలియజేశారు అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని నాలుగున్నర సంవత్సరాలుగా ఊరిస్తూ తమ ఉసురు పోసుకున్నందుకు నిరసనగా సమ్మె చేస్తున్న తమకు మద్దతు ఇవ్వవలసింది పోయి పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది అంగన్వాడి వర్కర్లు తమపై యుద్ధం ప్రకటించడం ఏమిటని వారు ప్రశ్నించారు మమ్మల్ని సాటి ఆడవాళ్లుగా గుర్తించండి అని మీ కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా ఇటువంటి బాధ కలిగితే మీరు ఇలాగే ప్రవర్తిస్తారా అని వారు పంచాయతీ సిబ్బందిని వాలంటీర్లను ప్రశ్నించారు పెండింగ్ లో ఉన్న అంగన్వాడి సెంటర్ల బిల్లులు వెంటనే చెల్లించాలని మెడికల్ లీవ్ సౌకర్యం రిటైర్మెంట్ కల్పించాలని ఎఫ్ఆర్ఎస్ యాప్ను రద్దు చేయాలని తాము సమ్మె చేస్తుంటే తమను అక్కచెల్లెల్లులా చూసుకోవాల్సిన తమ సొంత గ్రామాలకు చెందిన తమ సొంత అన్నదమ్ములు అక్క చెల్లెల్లులా భావించే పంచాయతీ సిబ్బంది వాలంటీర్లు తమపై యుద్ధం చేస్తున్నారని వారు వాపోయారు ఇప్పటికైనా తమకు అన్ని పార్టీలు లాగా సంఘీభావం తెలియజేసి తమ సమ్మెకు మద్దతు ఇవ్వాలని వారు పంచాయతి సిబ్బందిని వాలంటీర్లను కోరారు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు అంగన్వాడీలు నిరసన దీక్షకు సమ్మెకు వివిధ వర్గాల నుండి పార్టీల నుండి అనూహ్య మద్దతు వస్తుంది అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా దిగిరావాలని వారు ముక్తకంఠంలో కోరారు ఈ కార్యక్రమంలో పెరవలి ప్రాజెక్టు నాయకులు దుర్గ, రామలక్ష్మి, శ్రీ దుర్గ, కన్యాకుమారి, విజయ, పుణ్యవతి, జ్యోతి,నాగలక్ష్మి, రాణి, కృష్ణవేణి, విశాలి, సత్తార్ బి శాంత కుమారి బి నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురత్రయంలో అగ్ని ప్రమాదం



పెదపూడి, మేజర్ న్యూస్ : పెదపూడి మండలం అచ్చుతాపుర త్రయం గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి మూడు తాటాకిల్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో మూడు కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. తహసిల్దార్ టీ సుభాష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో పశ్చిమ ఏలూరు వంతెన గట్టుపై బొడ్డు దుర్గా, కొల్లి ధనలక్ష్మి , కొల్లి వీరయ్య అనే మూడు కుటుంబాలు తాటాకు ఇళ్లలో జీవిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ధనలక్ష్మి ఇంటి వద్ద కట్టెల పొయ్యి పై వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు యాపించి అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ మంటలు పక్కన గల మరో రెండు ఇళ్లకు వ్యాపించి పూర్తిగా కాలిపోయాయి మంటలు వ్యాపించడంతో ఇళ్లల్లోని వారు బయటకు పరుగులు తీశారు. ఆ ఇంటిలోని సామాగ్రి సంక్షేమ పథకాల ధ్రువపత్రాలు నగదు మంటల్లో కాలిపోయాయి. బాధితులు కట్టుబట్టలతో రోడ్డుపై పడ్డారు సమాచారం తెలుసుకున్న కాకినాడ అగ్ని మాపక దళం హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో మంటలను అదుపు చేశారు. అధికారులు రూ.2 లక్షల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా వేశారు. తహసిల్దార్ స్థానిక వీఆర్వో అంజిబాబు సంఘటన స్థలంలో వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు నివేదించనని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రోడ్డు ప్రమాదంలో మృత్యువాత

- ఆయన మరణ వార్త తెలుసుకొని సి.పి.ఎం. యు.టి.ఎఫ్. సి.ఐ.టియు. నాయకులు సంఘీభావం



**వి.ఆర్.పురం, మేజర్న్యూస్ :** యు.టి.ఎఫ్. ఉద్యమనేత, ఉపాధ్యాయ దిశనిర్దేశ, నాయకులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ బాబ్జి శుక్రవారం రోడ్డు ప్రమాదంలో అకాల మరణాన్ని పొందారు. శుక్రవారం భీమవరం లోని ఆకివీడు గ్రామంలో అంగన్వాడీ, నిరవధిక దీక్షలను సందర్శించి ప్రసంగించారు. తిరుగు ప్రయాణంలో వెళుతుండగా ఆయన రోడ్డు ప్రమాదానికిగురై మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న వరరామచంద్రాపురం, యు.టి.ఎఫ్, నాయకులు సోడి నాగేశ్వరరావు, సి.ఐ.టి.యు,జిల్లానాయకులు పూనెం సత్యనారాయణ,సీనియర్ నాయకులు పంకు సత్తిబాబు, అంగన్వాడి సి.ఐ.టి.యు,నాయకులు సున్నం రంగమ్మ, మండల కార్యదర్శి సోయంచిన్నబాబు,రైతుసంఘంనాయకులు వడ్లాదిరమేశ్, తదితరులు చిత్రపటానికి,నివాళులర్పించారు. అదేవిధంగా మండల కేంద్రం వి.ఆర్.పురంలో నిర్వహిక దీక్షలుచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలుఎమ్మెల్సీ షేక్బాబ్జి,అకాలమరణాన్ని పురస్కరించుకొని,దీక్షశిబిరంవద్దఅంగనవాడి ఆయాలు కార్యకర్తలు సి.ఐ.టి.యు. మౌనం పాటించారు. ఇటువంటి మహానీయులు మంచి మనిషి ఉద్యమానికి ఆయన మరణం తీరని లోటని వారు వాపోయారు.

## తెలుగు జాతి గర్జించే మహా పురుషుడు పొట్టి శ్రీరాములు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** తెలుగువారి కోసం పోరాడిన మహా పురుషుడు, ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహనీయుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు అని పలువురు నాయకులు కొనియాడారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాలు సామర్లకోట పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మఠం సెంటర్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో కమీసనర్ జె రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణ మూర్తి,అడల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు లు పాల్గొని పొట్టి శ్రీ రాములు చిత్ర పటాలను పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజల కోసం పొట్టి శ్రీరాములు చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్, బలుసు వాసు, గోల్టి సత్య నారాయణ, మున్సిపల్, మండల పరిషత్ సిబ్బంది, పలువురు కౌన్సిలర్లు, ఆయా పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శనివారం,16 డిశంబర్ 2023
2

## ఎమ్మెల్సీ షేక్ బాజ్జి మృతి కార్మిక వర్గానికి తీరనిలోటు - సిపిఎం



**చింతూరు, మేజర్ న్యూస్ :** ఉభయగోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి యాక్సిడెంట్‌లో అకాల మృతి చెందడంతో అంగన్వాడి శిబిరం వద్ద సంతాపం తెలియజేసి నివాళులు అర్పించడం జరిగింది. సాబ్జి చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ పూలమాలేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ బాబ్జి అకాల మృతి కార్మిక వర్గానికి తీరని లోటు అని, కార్మిక వర్గం చేసేటువంటి ప్రతి పోరాటానికి ఎప్పుడు అండదండలిస్తూ, శాసనమండలిలో కార్మిక సమస్యలపైన ప్రభుత్వాన్ని నిలదీసేవారని అన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో జాగ్రత్తలు తీసుకోవాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని జడ్పిటిసి బోనం సాయిబాబా, ఎంపీడీవో నాతి బుజ్జి, రాష్ట్ర ఔట్సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కనుమూరి శ్రీనివాసరాజు, ఎంఈఓ వరప్రసాదరావు లు అన్నారు. మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వంట పాత్రలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్న భోజన పథకంలో రాష్ట్ర ప్రభుత్వం గొప్ప మార్పులు తీసుకు వచ్చిందన్నారు. వంట పాత్రలు, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మనోహర్ లాల్ గుప్త ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

కాకినాడ,మేజర్‌న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు&కాకినాడ సిటిఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆదేశాలతో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి పురస్కరించుకుని శుక్రవారం కాకినాడలో జనసేన పార్టీ 35వ డివిజన్ నాయకుడు మనోహర్ లాల్ గుప్త ఆధ్వర్యంలో రామక్రిష్ణారావు పేట పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి సూర్యనారాయణపురం పొట్టిశ్రీరాములు విగ్రహం వరకు పాదయాత్రగా ఘనంగా కొవ్వొత్తుల ర్యాలీ జరిపి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ ఆనాడు 56 రోజులు కఠిక నిరాహార దీక్ష చేస్తూ మరణం సంభవిస్తుందని తెలిసి కూడా ప్రాణత్యాగానికి వెరవకుండా ఆంధ్రరాష్ట్రం కావాలన్న ఒక్క సంకల్పంతో పోరాడిన వైనం తెలుగు ప్రజలు ఎవ్వరూ మరువలేనిది అన్నారు. అంతటి త్యాగంతో ఏర్పడిన రాష్ట్రానికి నేడు తన కుటిల రాజకీయం కోసం రాజధాని లేని స్థితిని ఏర్పరిచిన ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే మొత్తం పాపమన్నారు.

మరిఈ ముఖ్యమంత్రి అదే అమరావతిలో పేలెస్ కట్టుకుని పరదాలమాటున ఉంటూ రాష్ట్రాన్ని పాలిస్తున్నాడనీ, కూల్చడమే తప్ప




రాజధానిని నిర్మించడం రాదని ప్రజలు భావిస్తున్నారన్నారు. అవినీతి సంపాదనతో దేశంలో అగ్రస్థానంలో ఉన్న ముఖ్యమంత్రికి ఆకలి విలువ, నిరాహారదీక్ష కసి, ఆత్మత్యాగం నొప్పి ఎలా తెలుస్తుంది అని ప్రజల గుండెలు మండుతున్నాయన్నారు. రాజధాని కట్టాలంతే అందుకు డబ్బులు ఖర్చుపెట్టాలి అది తనకు అక్రమ సంపాదనకు అడ్డు అని, పథకాల పేరుతో అవినీతి సంపాదన కోసం రాజధాని నిర్మాణం ఆపారన్నారు.


రాజధాని లేని రాష్ట్రం వైపు పారిశ్రామికవేత్తలు రాక అభివృద్ధి లేక ఎవరి కన్నూ తనమీద, తన అవినీతి సంపాదన మీద ఉండదు అని ఈ నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేసారు. నాటి నుండీ నేటి వరకు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ అమరావతే రాజధాని అని చెపుతూ ఒకే మాట మీద నిలబడిందనీ, అందుకే జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీలు ఉమ్మడి మేనిఫెస్టోలో అమరావతే రాజధాని అని పేర్కొన్నాయన్నారు. అయిదు నెలల తరువాత అమరావతి రాజధానిగా పునర్నిర్మాణమవుతుందనీ మన రాష్ట్రం రాజధాని కలిగిన రాష్ట్రంగా అవుతుందనీ ఆనాడే అమరజీవి పొట్టి శ్రీరాములుకి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబు, తోరం చిరంజీవి, తుమ్మలపల్లి సీతారాం, శెట్టి జోగిరాజు, రమణ, షేక్ మొహిద్దిన్,బషీర్,అజారుద్దీన్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిఐ కన్వీనర్‌గా అరిగెల



**అమలాపురం, మేజర్ న్యూస్ :** జిల్లా ఆర్‌టిఐ సెల్ కన్వినర్‌గా అరిగెల తేజ వెంకటేష్ ప్రమాణస్వీకారం చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వాసి అరిగెల తేజా వెంకటేష్ 2013లో భారతీయ జనతా పార్టీ పట్ల ఆకర్షితుడై బీజేపీలో క్రియాశీలక సభ్యుడిగా సీనియర్ నాయకులు ఆర్.వి.నాయుడు, మోకా వెంకట సుబ్బారావు సమక్షంలో పార్టీలో చేరి 2014 లో భారత ప్రధాని నరేంద్ర మోదీ కేంద్రంలో అధికారం చేపట్టిననాడు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి సారథ్యంలో బిజెవైఎం అమలాపురం పట్టణ కార్యదర్శిగా, తిరిగి 2016 ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు సారథ్యం నుండి 2023 వరకు మూడు పర్యాయాలు అమలాపురం పట్టణ ప్రధాన కార్యదర్శిగా సేవలందించి 2023లో ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయ్యాజీ వేమా, జిల్లా అధ్యక్షుడు యాళ్ల వెంకట రామమోహన్‌రావు (దొరబాబు), జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షుడు దూరి రాజేష్ కమిటీలో యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్ సారథ్యంలో జిల్లా ఆర్‌టిఐ సెల్ కన్వీనర్ గా ప్రమాణస్వీకారం చేసిన అరిగెల తేజ వెంకటేష్ కు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయ్యాజీ వేమా, జిల్లా అధ్యక్షులు యాళ్ల వెంకట రామ మోహన్ రావు (దొరబాబు), జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు , ఉపాధ్యక్షుడు దూరి రాజేష్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షురాలు నందూరి శ్రీరామ్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షురాలు జగతా శాంతి, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ, సొరాపల్లి శివలు శుభాకాంక్షలు తెలిపి ఇలాగే పార్టీకి తన అమూల్యమైన సేవలను అందిస్తూ ఇంకా అభివృద్ధిలోకి రావాలని కోరారు.

## శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీ హెూమం



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారిదేవస్థానం ఆధ్వర్యంలో క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఘనంగా చండీ హెూమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ వనదుర్గ అమ్మవారిని వివిధ రకముల పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వేద పండితులు వ్రత పురోహితులు అమ్మవారికి శ్రీ సూక్తం పురుష సూక్తం మూల మంత్రములు నవగ్రహ అర్చన నిర్వహించి 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హెూమం నిర్వహించిన భక్తులకు వేద పండితులు వేద ఆశీర్వచనం గావించిగా ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు , ఆలయ అర్చకులు, వ్రత పురోహితులు, ఐవి రామారావు, దేవస్థానం అధికారులు,గ్రామస్తులు, భక్తులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తిబాబు ఆధ్వర్యంలో 8వ డివిజన్‌లో 'ప్రజా చైతన్య పోరాటం'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ కార్యాలయంలో పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో ఎన్.సత్తిబాబు ఆధ్వర్యంలో 8వ డివిజన్ కొత్త కాకినాడ ప్రాంతంలో ప్రజా చైతన్యపోరాటం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు స్థానిక ప్రజలతో కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. స్థానికులు మాట్లాడుతూ అష్టకష్టాలు పడి పిల్లలని చదివిస్తున్నామనీ కానీ డిగ్రీలు చదివాకా ఉద్యోగాల కోసం వేరే రాష్ట్రాలకి వలస పోవాల్సి వస్తోందనీ, ముసలితనంలో తమకు ఆసరాగా వాళ్ళు ఉండే అవకాశం లేక మనసులో దిగులుతో ఆరోగ్యాలు పాడవుతున్నాయన్నారు. కొంతమంది నిరుద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ ఇస్తుందని చూసి చూసి కళ్ళు కాయలు కాచాయి కానీ నోటిఫికేషన్ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. జనసేన నాయకులు మాట్లాడుతూ ఈ అవినీతి వై.సి.పి ప్రభుత్వం ప్రజలు బాగుపడితే ఎక్కడ తన చేతినుండీ జారిపోతారో అని బతకనివ్వకుండా అలా అని చావనివ్వకుండా చేస్తోందనీ, ఇంకో మూడునెలల్లో రాష్ట్రానికి పట్టిన పీడ పోతుందనీ అంతవరకూ ఓపిక పట్టవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్.సత్తి బాబు, కె.రామకృష్ణ, ఎన్.గోవింద్, ఎన్.సురేష్, వి.చిన్న, వి.సూరి, జి. దుర్గ, బండి సుజాత, యేలేటి సోనీ ఫ్లోరెన్సు, బోడపాటి మరియ, సబ్బే దీప్తి, మోర్త రమణమ్మ, దూలపల్లి ఉమ తదితరులు పాల్గొన్నారు.

### గోకవరం వచ్చిన విజయవాడ కనకదుర్గ అమ్మవారు..

**- ఊరి చివర పొలిమేర నుంచి విజయవాడ కనకదుర్గమ్మ వారికి స్వాగతం పలికిన మహిళా భక్తులు**



**గోకవరం, మేజర్ న్యూస్ :** మండలంలో ఇంద్ర కీలాద్రి కనకదుర్గ అమ్మవారి ప్రచార రథంనికి మహిళా భక్తులు కోలాటాలతో స్వాగతం పలికారు. కనకదుర్గ అమ్మవారి ప్రచార రథం దేవి చౌక్ వద్దకు చేరుకొని మహిళా భక్తులతో ప్రత్యేక పూజలు చేసి హెూమాలు నిర్వహించారు. ప్రధాన రహదారి గుండ అమ్మవారి రథం వస్తుంటే మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవి చౌక్‌లో సామూహిక కుంకుమార్చనలు. చండీ హెూమం చేయడం జరిగిందని ఆలయ అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అమ్మవారిఆలయ సేవకులుఅమ్మవారిభక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సచివాలయమా..! విద్యుత్ శాఖ..?



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** గ్రామ, వార్డు, సచివాలయ వ్యవస్థలో ఎనర్జీ అసిస్టెంట్లు(జే.ఎల్.ఎం. గ్రేడ్ 2)గా చేరిన తమను సచివాలయ ఉద్యోగులగా గుర్తించాలని లేకపోతే విద్యుత్ శాఖ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలని వరరామచంద్రాపురం మండల విద్యుత్ శాఖ, డివిజన్, జిల్లా,రాష్ట్ర, ఉద్యోగులకు, అధికారులకు విజ్ఞప్తులు చేస్తున్నారు.అందులో భాగంగా విలీన మండలాల్లో,ఆశాఖ ఉద్యోగులు అధికారులకు విన్నవించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జె.ఎల్.ఎం. గా,సచివాలయంలో విధులు చేస్తామని, లేకుంటే విద్యుత్ శాఖలో చేస్తామని,రెండింటిలో చేయాలంటే మాకు రావాల్సిన టి.ఏ.డి.ఏ.ఎలవెన్సులు ఇవ్వాలని కోరారు.లేకుంటే ఏదో ఒక శాఖలో బాధ్యతలు నిర్వహిస్తామని సూచించారు. లేదంటే సచివాలయాల పరిధిలో పనిచేస్తామని వారు వివరించారు.ఏదైనా ప్రమాదం జరిగితే విద్యుత్ శాఖ, కుంటిసాకులు చెప్పి నష్టపరిహారం ఇవ్వకుండా చేస్తుందని వారు విమర్శించారు. ( విజ్ఞప్తులు) వినతిపత్రం సమర్పించిన వారిలో విలీన మండలాల జె.ఎల్.ఎం. గ్రేడ్ 2 ఉద్యోగులు తదితరులు హాజరయ్యారు.

# ఆశా వర్కర్లకు కనీసవేతనం చెల్లించాలి



**- నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నింటినా జీతాలు పెరగడం లేదు - కొండబాబు**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేసి, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ఆశ వర్కర్లను ఆదుకోవాలని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ 36 గంటల పాటు కలెక్టరేట్ దగ్గర నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో వనమాడి కొండబాబు పాల్గొని ఆశా వర్కర్ల నిరసనకు సంఘీభావం తెలియజేశారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జగన్ రెడ్డి పాదయాత్ర చేస్తూ ముద్దులు పెడుతూ, తలలను నిమురుతూ ఇచ్చిన హామీలు వాగ్దానాలను నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచిపోయాడని, జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినా, జీతాలు మాత్రం పెరగలేదని, దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిత్యవసర సరుకుల ధరలు, పెట్రోల్, గ్యాస్, విద్యుత్ ధరలు, ఇంటి పన్నులు ఆకాశాన్ని అంటుతున్నాయని, కోవిడ్ కాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు చెల్లించకుండా జగన్ ప్రభుత్వం శ్రమ దోపిడి చేస్తోందని, ప్రతి ఆశా కార్యకర్తకు కనీస వేతనం అమలు చేసి, 10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసి మరణించిన ఆశా వర్కర్లకు నేటికీ ఇన్సూరెన్స్ అందజేయడం జరగలేదని, ప్రభుత్వ ఉద్యోగులుగా ఆశాలను పరిగణించి సంక్షేమ పథకాల నుండి ఆశా వర్కర్లను జగన్ రెడ్డి ప్రభుత్వం దూరం పెడుతూ, వేతనాలు చెల్లించేటప్పుడు మాత్రం ఆశాలను గౌరవవేతనం పేరుతో పీఆర్సీ అమలు కాకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పీఆర్సీ అమలు చేసి, పని భారాన్ని తగ్గించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, గ్రాడ్యుటి అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబా, చింతలపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర ముగింపు బహిరంగ సభ విజయవంతం చేయాలి

**- విస్తృతస్థాయి సమావేశంలో వనమాడి కొండబాబు**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** వైసిపి ప్రభుత్వం అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలకు భరోసా కలిపిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయనగరం భోగాపురం నందు నిర్వహించు బహిరంగ సభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో పేర్కొన్నారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో కాకినాడ నగరంలో జరుగుతున్న భవిష్యత్తు గ్యారెంటీ రిజిస్ట్రేషన్, ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్, యువగళం పాదయాత్ర ముగింపు బహిరంగ సభ తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అరాచక పాలనలో ప్రజలకు కొండంత భరోసానిస్తూ నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రకు అడుగడుగునా రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, వైసిపి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ బాబుకు వివరిస్తూ వినతిపత్రం అందజేయడం జరుగుతుందని, యువగళం పాదయాత్ర ఈ నెల డిసెంబర్ 20వ తేదీన విజయనగరం జిల్లా, నెల్లిమర్ల నియోజకవర్గం, భోగాపురం మండలం, పోలిపల్లి నందు యువగళం ముగింపు సందర్భంగా ఎన్నికల శంఖారావం బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హాజరవడం జరుగుతుందని, ఎన్నికల శంఖారావం బహిరంగ సభకు కాకినాడ సిటీ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు ప్రజలు తరలివెళ్లి సభను విజయవంతం చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, చెక్కా శ్రీనివాస్, ఎం.ఎ. తాజుద్దీన్, ఒమ్మి బాలాజీ, తుమ్మల సునీత, మీసాల సునీత, దండుప్రోలు నాగబాబు, సికోటి అప్పలకొండ, ఎం.ఎ.సయ్యద్, కె.వి.ఎస్. మూర్తి, గాది శివ, బంగారు సత్యనారాయణ, నల్లూరి శ్రీనివాస్, ఎం.డి. ఆన్సర్, దేవు జయలక్ష్మి, రిక్కా లక్ష్మి, కేలంగి ప్రసాద్, పసగడుగుల శేషగిరిరావు, అయిషా, తిరిది ఎల్లయ్యమ్మ, మల్లాడి చిన్న, శేరు శ్రీను, వీరాంరెడ్డి వెంకటలక్ష్మి, పసుపులేటి వెంకటేశ్వరరావు, పాలిక నాని, మేడిశెట్టి చిన్ని, ఎరుపిల్లి రాము, మల్లాడి గంగాధరమ్, కోనాడ ప్రకాష్, బలరామ్, కోడూరి పెద్ద తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మక ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వండి



**- జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమలకుమారి**

**- జిల్లా సైన్స్ ఫెయిర్ పోస్టరు ఆవిష్కరణ**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** పాఠశాల స్థాయి నుంచి విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలకు అనుగుణమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమలకుమారి పిలుపునిచ్చారు. రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ఉన్నత పాఠశాలలో శుక్రవారం సాయంత్రం జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన సన్నాహక సమావేశాన్ని డివైఈవో నరసింహ పణి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఈవో కమలకుమారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ సృజనాత్మకత దాగి ఉంటుందని దానిని వెలికి తీసే ప్రయత్నం ఉపాధ్యాయులు చేయాలన్నారు. పాఠశాల, మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టులను ఈనెల 22,23 తేదీల్లో రామచంద్రపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించే జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు పంపించాలన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే విధంగా ప్రాజెక్టులను తయారు చేయాలన్నారు. మంచి ప్రాజెక్టులు రూపొందించే విధంగా ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులను, విద్యార్థులను చైతన్యవంతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి గిరజాల వెంకట సత్య సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేసేందుకు 17 కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. మండల స్థాయిలో ఈనెల 19 విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా విద్యా వైజ్ఞానిక సంస్థ విజయవంతానికి ప్రతిఒక్కరూ శక్తివంచ లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రామచంద్రపురం డివైఈవో నరసింహ ఫణి, జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శి బి.హనుమంతరావు, సమగ్ర శిక్షా ఏఎంఓ పి.రాంబాబు, ఎంఈఓ పి.షాలెం రాజు, ప్రధానోపాధ్యాయులు ఎం.అంబేద్కర్, ఎం.వెంకటరాజు, కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు టీ.వి.వి.ఎస్. తిలక్ బాబు తదితరులు జిల్లా సైన్స్ ఫెయిర్ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడారు. అనంతరం జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోస్టర్ను డీఈఓ కమలకుమారి తదితరులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయం వద్ద దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్పిటిసి బోనం సాయిబాబా, ఎంపీడీవో నాతి బుజ్జి, ఔట్సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కనుమూరి శ్రీనివాసరాజు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సాహించాలన్నారు. దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సాహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇటువంటి దివ్యాంగ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వర ప్రసాదరావు పాచ్చా సాహెబ్, ఐ.ఈ.ఆర్ టీచర్లు అరుణ, జానకి, ఉపాధ్యాయులు ప్రసాద్, సురేష్, ఆఫీసు సిబ్బంది రాంబాబు, సి.ఆర్.పిలు జాన్, సుధాకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు శాపం..

**- నూతన వంతెనకు శంకుస్థాపన చేసి నెలలు గడిచిన మొదలుకాని పనులు**

**- డిసెంబర్ నాటికి కొత్త వంతెన పూర్తవుతుందన్న ప్రజాప్రతినిధులు**

**- 115 సంవత్సరాల పురాతన ఇరుకు వంతెన**

**- ప్రతిరోజు గంటలు తరబడి నిలిచిపోతున్న వాహనాలు**



**గోకవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ముఖద్వారం అయినా దేవి చౌక్ సెంటర్లో ఉన్న బ్రిటిష్ కాలం నాటి 115 సంవత్సరాల గడిచిన పురాతన వంతెన ఇప్పుడు శిథిల స్థాయికి చేరుకుంది. రాజమండ్రి నుంచి భద్రాచలం వరకు వెళ్లాలంటే ఇదే వంతెన పై ప్రయాణం చేయాలి. భారీ వాహనాలతో ఇరుకు వంతెన వద్ద మలుపు తిరిగేటప్పుడు వంతెనకు ఉన్న ఇరువైపులా రక్షణ గోడలు పగిలిపోయి పడిపోవడంతో వాహనదారులు ఇప్పుడు అక్కడికి వచ్చేసరికి భయపడుతున్నారు. వంతెన కింద భాగంలో రెండు కన్నాలు కూడా పడ్డాయి ఏ సమయంలో ఈ వంతెన కూలిపోతుందో అనే భయంతో ప్రజలు ప్రయాణాలు చేస్తున్నారు. ప్రతిరోజు ఏదో ఒక సమయంలో ఈ ఇరుకు వంతెన వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఎన్నో పత్రిక కథనాలలో వార్తలు వచ్చిన అధికారులకు ప్రజా ప్రతినిధులకు కనబడలేనట్టుగానే వ్యవహరిస్తున్నారు. ఇదే వంతెన పై కొన్ని సంవత్సరాల క్రితం ఎందరో ప్రాణాలు కూడా కోల్పోయారు. అప్పటికన్నా ఈ వంతెన ఇప్పుడు వాహనదారులకు శాపంగా మారింది. 40 నిమిషాల పాటు వాహనాలు నిలిచిపోయిన స్థానిక ఎస్సై శివనాగ బాబు తో సహా తమ సిబ్బంది ట్రాఫిక్ క్లియర్ చేసిన సుమారుగా 40 నిమిషాల పాటు సమయం పట్టిందని ఎస్సై చెప్పారు. అధికారులు ప్రజాప్రతినిధులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి నూతన వంతెన నిర్మాణానికి తొందరగా చర్యలు తీసుకోవాలని వాహనదారులు గ్రామ ప్రజలు స్థానికులు కోరుతున్నారు.

# అజ్జరం గ్రామంలో జలజీవన్ మిషన్ పనులు ప్రారంభం



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అజ్జరం గ్రామంలో డిసెంబర్ 15వ తేదీ శుక్రవారం జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా 80 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో చేపడుతున్న మంచినీటి పథకానికి అజ్జరం గ్రామ సర్పంచ్ సుధా భూషణం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. గ్రామంలో ఇటీవలే ఈ పథకానికి నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు 80 లక్షల రూపాయలు కేటాయించి శంకుస్థాపన చేశారని అందుకు అజ్జరం గ్రామ ప్రజలు అందరి తరపున నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేశారు. అజ్జరం గ్రామ ప్రజలకు ఇంటింటికి త్రాగునీరు అందించాలని తన చిరకాల కోరిక నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని గ్రామ సర్పంచ్ సుధా భూషణం మేజర్ న్యూస్ తో తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అజ్జరం గ్రామ సర్పంచ్ సుధా భూషణం తో పాటు వైస్ ప్రెసిడెంట్ సురేష్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి వాలంటీర్లు గ్రామపంచాయతీ సభ్యులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## తపాలా శాఖ ఉద్యోగులకు బిజెపి తెలుగుదేశం పార్టీ నాయకుల మద్దతు



**చింతూరు,మేజర్న్యూస్ :** అఖిలభారత తపాల శాఖ ఉద్యోగుల యూనియన్ పిలుపు మేరకు, తమ కోరికల సాధనకు చింతూరు సబ్ డివిజన్లోని గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగుల సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. వీరికి మండల తెలుగుదేశం అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, బిజెపి మండల కన్వీనర్ డి.వి.యస్.యస్.యన్. రమణారెడ్డి (చిట్టిబాబు), జనసేన పార్టీ మండల అధ్యక్షులు మడివి రాజు శుక్రవారం మద్దతు తెలిపారు. వారి సమస్యల పోరాటానికి తమ పార్టీల తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు సబ్ డివిజన్ అల్లి శ్రీనివాసరావు, శీను బాబు (గోడ్లగూడెం) పులి వెంకట్ నారాయణ, సత్యనారాయణ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆదా చేయండి - దేశాన్ని నిర్మించండి

**శక్తి ఆదాచేసే తెలివైన వినియోగదారుడిగా ఉండండి**
**- ఏపిఇపిడిసిఎల్ ఇఇ ప్రభాకర్**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** విద్యుత్‌ను పొదుపుగా వినియోగంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, విద్యుత్‌ను ఆదా చేసి, తెలివైన వినియోగదారుడిగా ఉండాల్సిన అవసరం ప్రస్తుత పరిస్థితులలో ప్రతీ ఒక్కరిపైన బాధ్యత ఉందని, ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్. ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ ఎలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇళ్ళు అయినా, ప్రభుత్వ కార్యాలయాలు అయినా ప్రతీ పని విద్యుత్‌తో ముడిపడి ఉంటుందని, దీంతో విద్యుత్ వినియోగం నానాటికి పెరిగిపోతుందని, ఫలితంగా బిల్లులు అధికంగా రావడమే కాకుండా పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఆయన తెలిపారు. కావున ఈ వారోత్సవాలలో సబ్‌స్టేషన్‌ళ్ళు, విద్యా సంస్థల్లో విద్యుత్ ఆదాపై పలు కార్యక్రమాలు నిర్వహించి, రైతులు, వినియోగదారులు, పారిశ్రామిక వేత్తలకు విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ శాఖ ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్ డిజిటల్ మీటర్లు అతి చిన్న ఎల్ఇడి లైట్లు వినియోగించినా, లెక్కిస్తాయని, గతంలో ఉన్న మెకానికల్ మీటర్లు తొలగించి, వాటిని ఏర్పాటు చేయడం జరిగిందని, రిమోట్‌తో ఆఫ్ చేసినా, టివి, ఛార్జర్‌లకు ఉన్న ఎల్ఇడి లైట్లు విద్యుత్ వాడకాన్ని పరిగణనలోనికి తీసుకుంటాయని, ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించాలని తెలిపారు. ఇళ్ళల్లో సాధారణ ఫిలమెంటు బల్బులు వాడరాదని, సిఎల్ఎఫ్, ఎల్ఇడి బల్బులు వాడాలని వాటి వాడకంతో విద్యుత్ ఆదా, ఎక్కు వెలుతురు, ఎక్కు కాలం మన్నిక వస్తాయని, 3 వాట్ల ఎల్ఇడి బల్బు వెలుతురు 45 వాట్ల ఫిలమెంటు బల్బుతో సమానంగా వెలుతురు ఇస్తుందని, ఈ వాతావరణంలో కార్బన్ విడుదల చేయదని, అలాగే టివి చూసాక రిమోట్‌తో కాకుండా స్విచ్ ఆఫ్ చేయాలని, లేని పక్షంలో ఎల్ఇడి లైటు ఆన్‌లో ఉన్న కారణంగా డిజిటల్ మీటరు కౌంట్ చేస్తునే ఉంటుందని తెలిపారు. ఐఎస్ఐ మార్కు ఉన్న గృహోపకరణాలు వాడాలని ఆయన సూచించారు. కరెంటు స్టవు, వాటర్ గీజర్‌ల బదులు గ్యాస్ హీటర్లు, కుక్కర్లు, బయోగ్యాస్ వినియోగించాలని సూచించారు. కంప్యూటర్లకు ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలని, షట్‌డౌన్ చేశాక స్విచ్ ఆఫ్ చేయాలని సూచించారు. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని, ఇళ్ళల్లో సిఎల్ఎఫ్, ఎల్ఇడి బల్బులు వాడితే 40 శాతం విద్యుత్ ఆదా అవుతుందని ఆయన సూచించారు. సహజంగా వచ్చే గాలి, వెలుతురును వినియోగించుకో వాలని, సెల్‌ఫోన్ ఛార్జింగ్ అయ్యాక స్విచ్ ఆఫ్ చేయకపోతే ఛార్జర్‌లో ఉన్న ఎల్ఇడి లైటుకు విద్యుత్ కాలుతుందని, మిక్సి, కూలర్, వాషింగ్‌మిషన్, ఏసి, షోకేస్ ఐటమ్స్, ఇస్త్రీపెట్టె, హోమ్ థియేటర్స్, టివి, సౌండ్ సిస్టమ్స్, దోమల మిషన్లు అవసరం లేకపోతే స్విచ్ ఆఫ్ చేయాలని సూచించారు. అలాగే రైతులు ఉచిత విద్యుత్‌ను ఇతర అవసరాలకు వాడరాదని, మోటారులకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని, ఐఎస్ఐ మార్కు మోటార్లు వినియోగిస్తే 20 శాతానికి పైగా విద్యుత్ ఆదా అవుతుందని తెలిపారు. పైపులైన్లు వంపులు, బెండులు, వాల్వులు, జాయింట్లు ఎక్కువగా లేకుండా చూసుకోవాలని, ఎపిఇపిడిసిఎల్ఇఇ ప్రభాకర్ విద్యుత్ వినియోగదారులకు సూచించారు.






## కాపు కార్తీక వన మహోత్సవం వాయిదా

**- ఎప్పుడు జరిగేదీ ప్రకటన ద్వారా తెలియజేస్తామన్న నిర్వాహకులు**

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఈ నెల 17వ తేదీన తలపెట్టిన కాపు కార్తీక వన మహోత్సవం వాయిదా వేయడం జరిగిందని, తిరిగి ఎప్పుడు జరిపేదీ ప్రకటన ద్వారా తెలియజేస్తామని ఆంధ్ర కాపు సద్భావన సంఘం, కాకినాడ అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆంధ్ర కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో, కాపు కార్తీక వన మహోత్సవం ఈనెల డిసెంబర్ 10న ఆదివారం జరుపుటకు నిర్ణయం జరిగింది. మిచౌంగ్ తుఫాన్ కారణంగా శుభం కాపు కళ్యాణ మండపం ఆవరణలో వర్షపు నీటితో ప్రాంగణం అంతా మునిగిపోయినందున, ఈ కార్యక్రమాన్ని మరో ఆదివారం నిర్వహించుటకు వాయిదా వేయడం జరిగింది. ఈ డిసెంబర్ 17న ఆదివారం కాపు వనభోజన మహోత్సవం జరుపుటకు తలపెట్టడం జరిగిందనీ, కానీ శుభం కాపు కళ్యాణ మండపం ఆవరణ సభా ప్రాంగణం ఇంకను వర్షపు నీటితో ఉన్నదని, కాపు కళ్యాణ మండపం ఆవరణ సభాప్రాంగణం వర్షపు నీరు తగ్గని కారణంగా, తిరిగి కాపు వనభోజన మహోత్సవ కార్యక్రమం ఎప్పుడు జరిగేది ప్రకటన ద్వారా తెలియజేస్తామన్నారు. కార్యక్రమ అవాంతరానికి చింతిస్తున్నామని ఆంధ్ర కాపు సద్భావన సంఘం, కాకినాడ అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు తెలియజేశారు.

## అంగన్‌వాడీ సెంటర్ తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- పోలీస్‌స్టేషన్‌లో అంగన్‌వాడీలు ఫిర్యాదు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె శుక్రవారానికి 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ సెంటర్‌లో సమ్మె శిబిరం వద్ద ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే అంగన్‌వాడీ సెంటర్‌ల తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పెద్దాపురం పోలీస్‌స్టేషన్‌లో అంగన్‌వాడీలు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.క్రాంతికుమార్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు నాగమణి, అమల, వరలక్ష్మీ, ఫాతిమా, ఎస్తేర్‌రాణి, వనకుమారి, వసంత, తులసి, పద్మ, స్నేహలత, నెహ్రూ కుమారి, కాలె దేవి, జె.సూర్యకుమారి, జ్యోతి, మాచరమ్మ, లోవతల్లి తదితరులు పాల్గొన్నారు.

## 44వ డివిజన్‌లో 'భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్తుకు హామీ యాత్ర'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్తుకు హామీ యాత్రా కార్యక్రమం తుమ్మలపల్లి సీతారాం ఆధ్వర్యంలో 44 డివిజన్ గౌరీ శంకర్ వీధి ద్వారకానగర్ ప్రాంతంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ వై.సి.పి ప్రభుత్వ హయాములో లోపభూయిష్టమైన విధి విధనాలతో భవన నిర్మాణ రంగం పూర్తిగా కుదేలయ్యిపోయిందన్నారు. ఒక పాలసీ అమలులోకి తీసుకొచ్చే ముందర దానిపై సమగ్రంగా పరిశీలన జరిపి అందులోని లోటుపాట్లను క్షేత్ర స్థాయిలో తెలుసుకుని ఆచరణలోకి తీసుకురావాలనీ అందుకు భిన్నంగా చేస్తే ఎలా ఉంటుందో ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇసుక సీనరేజి విషయంలో చూస్తున్నామన్నారు. కేవలం తన ధన దాహంతో మొత్తం గుప్పిట్లో పెట్టుకోవాలన్న దురాలోచనతో తన బినామీకి ఇచ్చి అత్యధిక రేట్లకు ఇసుకని మార్కెట్లో అమ్ముతూ గృహనిర్మాణ రంగాన్నీ, మౌలికసదుపాయాల నిర్మాణాలనీ ఇలా మొత్తం నిర్మాణ రంగాన్ని చంపేసారన్నారు. దీని ఫలితంగా భవన నిర్మాణ రంగ కార్మికులు పనులు లేక కుటుంబాన్ని పోషించలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కోకొల్లలనీ వీరి కుటుంబాల ఉసురుకి జగన్మోహన్ రెడ్డిదే బాధ్యత అన్నారు. ఇలాంటి అసమర్ధ ముఖ్యమంత్రిని ఇంటికి పంపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకోసం జనసేన అండగా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోరం చిరంజీవి, గరగ శ్రీనివాస్, శెట్టి జోగిరాజు, అడపా నరేష్ కుమార్, ముమ్మిడి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి సమాచారం ఇచ్చిన ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలి



**- గిరిజన హక్కుల సంరక్షణ సమితి రాష్ట్ర ప్రెసిడెంట్ ఆనంద్ పాల్ రెడ్డి**

**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ హక్కులను ఉల్లగిస్తూ ఆర్టిఐ ద్వారా సమాచారం కోరగా అసంపూర్తి,తప్పుడు సమాచారం ఇచ్చిన ఎంపీడీఓ ఎం గోవింద్ పై చర్యలు తీసుకోవాలని గిరిజన సంరక్షణ సమితి రాష్ట్ర ప్రెసిడెంట్ ఆనంద్ పాల్ రెడ్డి తెలిపారు.రౌతులపూడి మండల పరిషత్ కు 2021 సంవత్సరంలో జరిగిన కో ఆప్షన్ ఎన్నిక అభ్యర్థి వివరాలు కోరడం జరిగిందన్నారు.దీనిపై ఎంపీడీవో దురుద్దేశంతో అసంపూర్తి మరియు తప్పుడు సమాచారం ఇచ్చియున్నారు.ఈ విషయమై 29 - 11- 2023 తేదీన రాష్ట్ర సమాచార కమిషనర్ వారికి అపిలేట్ చేశాను.దీంతో కమిషన్ వారు స్పందించి పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని ఎండిఓను ఆదేశించారు.కమిషన్ ఆదేశాల మేరకు కో ఆప్షన్స్ సభ్యుడు చింతకాయల వీర వెంకట సత్యనారాయణ కుల ధ్రువీకరణ నకలను ఎంపీడీవో పంపించారు.మండల కో ఆప్షన్ పదవి క్రిస్టియన్ మైనార్టీ లేదా మైనార్టీ వర్గానికి రాజ్యాంగం కల్పించింది.కుల ధ్రువీకరణ పత్రంతో అర్హత లేని వ్యక్తికి కో ఆప్షన్ పదవి ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి కట్టబెట్టినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం కోఆప్షన్ సభ్యుడిగా ఎన్నికైన కొప్పుల వెలమ (బి సి డి ) కులానికి చెందిన కుల ధ్రువీకరణ పత్రం ఇస్తే ఎలా ఎంపిక చేశారని ఆయన ప్రశ్నించారు.అర్హత లేని అభ్యర్థిని కో ఆప్స న్ గా ఎంపిక చేయడంలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఎండిఓ హస్తం ఉందన్నారు.కో ఆప్షన్ అభ్యర్థి ఎన్నిక సమయంలో సమర్పించిన పత్రాలు వివరాలు గత ఆర్టిఐ ద్వారా కోరగా అస%శీ%పూర్తి సమాచారం ఇచ్చారన్నారు.ప్రస్తుత కో ఆప్షన్ ములపూడి గ్రామానికి సర్పంచ్ గా పోటీ చేసి ఓటమి పాలయ్యారన్నారు.సర్పంచ్ ఎన్నికల సమయంలో మంజూరు చేసిన కుల దృవీకరణ పత్రాని ఆధారంగా తీసుకొని కో ఆప్షన్ పదవికి ఎలా అర్హత కల్పిస్తారని ప్రశ్నించారు.ఏలేశ్వరం రౌతులపూడి మండలాలో పనిచేసిన ఎంపీడీవో ఎం గోవింద్ రాజకీయ అండదండలు చూసుకుని ప్రభుత్వం నియమ నిబంధనలను విడిచి బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.సమాచారం అడిగిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తూన్నారన్నారు. విషయంపై ఉన్నతాదికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

# జాతీయ మెడికల్ కౌన్సిల్ ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం

**- వైద్య విద్యార్థుల ద్వారా కుటుంబ దత్తత కార్యక్రమం**
**- 150 మంది వైద్య విద్యార్థులచే 750 మంది కుటుంబాల దత్తత**
**- ప్రిన్సిపల్ డా బి. సౌభాగ్య లక్ష్మి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జాతీయ మెడికల్ కౌన్సిల్ వారి మార్గదర్శకాలు మేరకు రాజమహేంద్రవరం ప్రభుత్వ మెడికల్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం కింద శిక్షణ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపాల్/అడిషనల్ డి.ఎం.ఇ, డా బి. సౌభాగ్య లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాంపై సూపరింటెండెంట్ జీ జి హెచ్ మరియు హెచ్ వో డి కమ్యూనిటీ మెడిసిన్ - డా ఎంఎల్ .సూర్యప్రభ , వైస్ ప్రిన్సిపల్ కేవి శివ ప్రసాద్, నోడల్ అధికారి -డా.పి.మనోజ్ హెల్త్ ఎడ్యుకేటర్ ఆర్. శ్రీనివాస్, ఆధ్వర్యంలో జీ.ఎమ్.సిలో శిక్షణ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్/అడిషనల్ డి.ఎం.ఇ, డా బి. సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ, జాతీయ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీ మొదటి ఏడాది చదువుతున్న విద్యార్థులకు ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం ను అనుసంధానం చేయడం జరుగుతోందని అన్నారు. ఆ మేరకు రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్నమాచారి రోడ్, దుర్గా నగర్, వాంబే కాలనీ లోని 750 మంది కుటుంబాలను 150 మంది మెడికల్ విద్యార్థులు ఒకొక్కరు 5 కుటుంబాలను దత్తత తీసుకుని వారితో అనుబంధం పెంచుకోవడం జరుగుతుందని అన్నారు. వారికి వైద్య, ఆరోగ్య పరంగా సూచనలు, సలహాలు అందిస్తూ ఐదు సంవత్సరాలు పాటు ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చెయ్యడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. నోడల్ అధికారి -డా.పి.మనోజ్ ఆధ్వర్యంలో పూర్తి పర్యవేక్షణ బాధ్యతలను చెప్పట్ట నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా వి సూర్యారావు, డా కె.. దీప్తి, డా పి. మనోజ్, వైస్ ప్రిన్సిపల్ కేవి శివ ప్రసాద్, నోడల్ అధికారి -డా.పి.మనోజ్, హెల్త్ ఎడ్యుకేటర్ ఆర్. శ్రీనివాస్, మొదటి ఏడాది మెడికల్ విద్యార్థులు, ఏ ఎన్ ఎమ్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమర జీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

**- ఆర్డీఓ సీతారామారావు**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని పెద్దాపురం ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. శుక్రవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో అమర జీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఆర్డీఓ జె.సీతారామారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ సిహెచ్.వెంకటలక్ష్మీ, డిటి భానుకుమార్, రాజు, నారాయణ, ప్రసాద్, రమేష్‌కుమార్, ఆనంద్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సామర్లకోట- కాకినాడ ప్రధాన రహదారి దుస్థితిపై జనసేన ఆధ్వర్యంలో నిరసన పాదయాత్ర



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** వికేరాయపురం నుండి మాధవపట్నం వరకు ఆరు కిలోమీటర్ల పాదయాత్ర భారీగా ఎత్తున పాల్గొన్న జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు. ప్రధాన రహదారిపై గోతులు పోల్చుదాం ప్రాణాలు కాపాడుదాం అనే నినాదంతో నిరసన నిద్రపోతున్న ప్రభుత్వాన్ని నిద్రలేపేందుకే పాదయాత్ర నిర్వహిస్తున్నామని తుమ్మల రామస్వామి తెలిపారు. ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతున్న ప్రభుత్వానికి పట్టడం లేదు. రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే ఆందోళన ఉదృతం చేస్తాం. అని చెప్పారు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సామర్లకోట కాకినాడ రోడ్డు పరిస్థితిపై ఇప్పటికే పలుమార్లు ఆందోళన చేసామని అన్నారు రోడ్లు బాగోలేని కారణంగా అనేకమంది ప్రమాదాలకు కొని తెచ్చుకుంటున్నారని ఇప్పటికే కొంతమంది ప్రాణాలు కోల్పోయారని ఇదే పరిస్థితి. కొనసాగితే రానున్న రోజుల్లో మరిన్ని ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు. తక్షణం ప్రభుత్వం జోక్యం చేసుకొని సామర్లకోట కాకినాడ రోడ్డును పూన నిర్మించాలని తుమ్మల రామస్వామి బాబు డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో జనసేన పార్టీ నాయకులు పెట్ట జానకి రామారావు సరోజ వాసు అధిక సంఖ్యలో జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యవసాయ మండలి సమావేశం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన మిచౌంగ్ తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేసే ప్రక్రియ వేగవంతం చేసి రైతులకు భరోసా ఇస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ మండలి సమావేశంకు ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో మిచౌంగ్ తుఫాను కారణంగా మండలాలు వారీగా పంటల నష్టాన్ని అంచనా వేసే ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరుగు తుందన్నారు. జిల్లాలో 15677 హెక్టార్ల పంట నష్టం జరిగిందని, ఇందుకు సంబంధించి రూ.21.44 కోట్ల ఇన్పుట్ సబ్సిడీ అవసరం అవుతుందని, ఆమేరకు ప్రతిపాదనలు పంపామన్నారు. ఇప్పటి వరకు 5157.37 హెక్టార్ల లో అంచనాలు పూర్తి చేశారన్నారు. 70826 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు విస్తీర్ణం కాగా ఇప్పటి వరకు 59788 హెక్టార్ల లో కోతలు పూర్తి అయ్యాయని తెలిపారు. మిచౌంగ్ తుఫాను హెచ్చరికల ను డిసెంబర్ మొదటి రోజు నుంచి భారీ వర్షాల పై సూచనలు చేస్తూ రైతులను హెచ్చరించడం జరిగిందన్నారు. అప్పటికే జిల్లాలో 65 శాతం కోతలు పూర్తి చెయ్యడం జరిగిందన్నారు.

రెండు, మూడు తేదీల్లో కోతలు కోసిన పంటలకు మిల్లులకు తరలించి, ఆఫ్ లైన్ ద్వారా కొనుగోళ్లు చేశామన్నారు. వాటి వివరాలు ఆన్లైన్‌లో క్రోడీకరించి నట్లు పేర్కొన్నారు. పంట నష్టం అంచనా కోసం గ్రామ స్థాయిలో కమిటీ లను వేసి డిసెంబర్ 18 నాటిని ఎన్యూమరేషన్ పూర్తి చేసి, డిసెంబర్ 23 నాటికి జిల్లా స్థాయి నివేదిక ప్రభుత్వానికి అందించడం జరుగుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టం నివారణ కోసం తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు తప్పని సరి అని స్పష్టం చేశారు. ఆమేరకు మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. పొగాకు నారుకి తీవ్ర నష్టం కలిగిందని, బ్యాంకు రుణాలను రీ షెడ్యూల్ చెయ్యాలని రైతులు కోరగా, ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం అని జాయింట్ కలెక్టర్ తెలియ చేశారు. ఈ సమావేశంలో ఆదర్శ రైతులు వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు, హార్టికల్చర్ అధికారి సరస్వతి, డి ఎ హెచ్ ఎస్ జీ టి సత్య గోవింద్, ఎస్ ఈ ఇరిగేషన్ శ్రీనివాస రావు, సిపివో ఎ. ముఖ్య లింగం, ఎల్ డి ఎం డివి ప్రసాద్, సభ్యులు , ఆదర్శ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వాసిరెడ్డి సత్యకుమార్ ఆధ్వర్యంలో 'నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడలో అందరి నోట'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటీ జనసేన పార్టీ ఇన్చార్జి మరియు రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముత్తా శశిధర్ ఆదేశాల మేరకు నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడలో అందరి నోట అనే కార్యక్రమం శుక్రవారం 41 డివిజన్ ఒంటిమామిడి సెంటర్లో వాసిరెడ్డి సత్యకుమార్ ఆధ్వర్యంలో ఆకుల శ్రీను పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ ఒకనాడు ప్రజలను పాలించిన ప్రభుత్వాలకి వారు చేసిన మంచిపనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఉదాహరణగా చెప్పుకునేవారనీ, అవి చరిత్రలో మైలురాయిలా ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నాయనీ కానీ నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవి సరికొత్త పుంతలు తొక్కుతున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నాం అని చెపుతున్న సంక్షేమ పథకం పేరుతో పాటు అందులో ప్రజలకు మంజూరు చేసిన డబ్బులు దీనికి తోడుగా దానితో పక్కనే ఆపథకంలో వై.సి.పి చేసిన అవినీతి మొత్తం అనే సరికొత్త సమీకరణం చెప్పుకోడం నేటి చరిత్ర చందాన తయారయ్యిందని విమర్శించారు. నాలుగురోజుల క్రితం నాదెండ్ల మనోహర్ గారు బయటపెట్టిన వై.సి.పి ప్రభుత్వ అవినీతి దీనికి ఉదాహరణలన్నారు. ఈ అవినీతి వై.సి.పి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలనీ లేకపోతే గుడినీ, గుడిలో లింగాన్నీ కూడా మింగేసేలా ఉన్నారన్నారు. ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతిని ప్రజలలోకి తీసుకెళ్ళి జాగృతం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, జిల్లా కార్యదర్శి బడే కృష్ణ, జనసేన నాయకులు బ్రహ్మాజీరావు, సత్యనారాయణ, సతీష్, గిరిధర్, మణి, చోడిసెట్టి శ్రీమన్నారాయణ, చీకట్ల వాసు, మిరియాల హైమావతి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శనివారం,16 డిసెంబర్ 2023


## ఎస్.ఎస్.ఏ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల విద్యాశాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్షణ ఉద్యోగుల (కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్) నూతన కార్యవర్గాన్ని శుక్రవారం విద్యాశాఖ కార్యా లయం నందు ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి.కళ్యాణ్,ఉపాధ్యక్షులుగా ఎం.లావణ్య, ట్రెజరర్‌గా వి.సువర్ణరత్నం, కన్వీనర్‌గా డి.మూర్తి, కో-కన్వీ నర్‌గా బి.తరుణ్‌కుమార్, మహిళా అధ్యక్షురాలుగా పి.పావని, గౌరవాధ్యక్షులుగా జి.ప్రకాశరావులను ఎన్నుకున్నట్లు అధ్యక్షులు పి.కళ్యాణ్ తెలిపారు.

## ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మిల ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ జె.సురేంద్ర సూచనలతో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛ సంకల్పం, క్లీన్ ఆంధ్రప్రదేశ్-క్లీన్ పెద్దాపురం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 12, 19, 27 వార్డులలో
ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. జంగిల్ క్లియరెన్స్, డ్రైన్ల క్లీనింగ్ పనులు నిర్వహించి, దోమల నియంత్రణకు ఎబిట్ స్ప్రే చేయడం జరిగింది, ప్రజలకు మైక్ ద్వారా జగనన్న స్వచ్ఛ సంకల్పంపై కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు కె.జయరామ్, కె.వరప్రసాద్, ఎం.దుర్గాప్రసాద్, పి.వెంకటరమణ, సిహెచ్.ప్రత్యూష, ఎం.హైమ, కె.భవాని, ఎస్‌కె.దాదాజీ, డి.సత్తిబాబు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.


# వాసిరెడ్డి శివ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళి

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు & కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్‌గారిఆదేశాలతో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి పురస్కరించుకుని శుక్రవారం సూర్యనారాయణపురంలో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వాసిరెడ్డి శివ మాట్లాడుతూ ఈ విగ్రహం కాకినాడలో సూర్యనారాయణపురంలో మొట్టమొదటిగా ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహం అని అటువంటి మహానుభావునికి ఇవాళ నివాళులర్పించడం తమ అదృష్టమన్నారు. భాష ప్రయోక్త రాష్ట్రాల ఏర్పాట్లు ఆ మహనీయుడు కృషి వలన ఆయన ఆత్మ త్యాగం వలన మాత్రమే ఏర్పడ్డాయని ఇవాళ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటం అంతటి గొప్ప నాయకుడు యొక్క పోరాట పటిమ మరియు ఆత్మ త్యాగం వలనే అని భావితరాలకు ఆ స్ఫూర్తి ఆదర్శం అని తెలిపారు.

ఆయన పట్టుదలతో 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఈ రాష్ట్రాన్ని సాధించారని కానీ ఈలాంటి సందర్భంలో రాజకీయాలు మాట్లాడటం సమంజసం కాదని కానీ



జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేసిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే పేరుగాంచిన ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసిన ఆ మహానుభావుడు యొక్క దీక్ష పట్టుదల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన తెలిపారు. రఘు శాంతి స్కూల్ రమణ మాస్టర్ మాట్లాడుతూ కాకినాడలో మొట్టమొదటిగా ఈ విగ్రహం ఏర్పాటు విషయంలో తాను



కూడా ఉన్నానని అలాంటి మహనీయుని స్మరించుకోవడం చాలా ఆనందమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తలాటం సత్య, సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ, నాయకులు ఆకుల శ్రీనివాస్, వాసిరెడ్డి సతీష్, దారం సతీష్, షమీర్, కసుమూర్, సాయి, అజయ్ యాదవ్, మిరియాల హైమావతి, చీకట్ల వాసు, మనోహర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల పెద్ద కొడుకు, ప్రపంచానికి పెద్ద దిక్కు ప్రధాని నరేంద్ర మోడి

**- మానేపల్లి అయ్యాజీ వేమ**



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** వికసిత భారత సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా పి గన్నవరం మండలం, ఉడిముడి గ్రామంలో సర్పంచ్ నూకపెయ్యి ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుకి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు అయ్యాజీ వేమ హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు నిరుపేదలకు జీవన ప్రమాణాన్ని మెరుగుపరచి వారి అభివృద్ధికి ఎంతగానో తాడ్పడుతున్నాయని అన్నారు.రష్యా ఉక్రెయిన్ యుద్ధ సమయములో ఇరుదేశాల మధ్య మధ్యవర్తిత్వం వహించి ప్రపంచానికే పెద్దదిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓ పి ఆర్ డి ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, తిక్క సత్యనారాయణమూర్తి, అడ్డాల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ ఆదిమూలం సూరయ్య చెల్లింగి త్రినాధరావు, పంచాయతీ కార్యదర్శిరాణి, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు హాజరయ్యారు.

## మానవతా దృక్పధంతో ఆలోచించాలి

**- జనసేన అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** మానవతా దృక్పథంతో ఆలోచించి అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయం చేయాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆశక్తికర విషయాలు మాట్లాడారు, ఎన్నికల సమీపిస్తున్న వేల,ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వానికి ఎందుకు ఇంత నిర్లక్ష్యం మని ఆయన ప్రశ్నించారు.రాష్ట్రంలో ఉన్న 52 వేల అంగన్వాడీ కేంద్రాల్లోసుమారు లక్షమందికిపైగా మహిళలు,కార్యకర్తలుగా హెల్పర్లుగా నామమాత్రపు వేతనాలకు పనిచేస్తున్నారని.ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.కనీసం ఇచ్చిన హామీలను మాత్రమే అడుగుతున్నారనిఆయనగుర్తుచేశారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ విధానాన్ని వీరికి వర్తింపజేయాలని, ఆయన ప్రభుత్వానికి సూచించారు.ఈ చిరుద్యోగుల ఆర్థిక పరిస్థితులు,మానవతా దృక్పథంతో,ప్రభుత్వం స్పందించాని ఆయన కోరారు.ప్రతిపక్ష నేతగా వుండి పొరుగు రాష్ట్రాలకంటే 1000/- రూపాయలు ఎక్కువ ఇస్తానని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాటమార్చడం న్యాయంగా ఉందాని ఆయన ప్రశ్నించారు. ఎప్పటికైనా స్పందించి ఉద్యమం ఉధృతం కాకుండా హామీలు నెరవేర్చాలని సూచించారు.

## ఘనంగా వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో సర్దార్ వల్లభ్ భాయి పటేల్, అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఎంపిడిఓ నాతి బుజ్జి, మండల విద్యాశాఖాధికారి, పి.వి.ప్రసాదరావు, పరిపాలనాధికారి, టి.వి.సురేంద్ర రెడ్డి వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారని తెలిపారు. అమరజీవి పొట్టిశ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి యైన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన వాడు, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములుఅని కొనియాడారు.ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు, మండల పరిషత్ సిబ్బంది మండల విద్యాశాఖ సిబ్బంది ఉన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి





కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అవతరణ మూలపురుషుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా శుక్రవారం కాకినాడ రామారావుపేట సీబీఎం స్కూల్-ఫెలోషిప్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా.. కాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కూడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, అయ్యరక కార్పొరేషన్ చైర్పర్సన్ ఆవాల రాజేశ్వరి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర సమరయోధుడిగా, తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర సాధనలో పొట్టి శ్రీరాములు చేసిన త్యాగనిరతి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు జీవిత విధానం తెలుగు ప్రజలందరికి ఆదర్శంగా నిలుస్తుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేసి, ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు మహోన్నత వ్యక్తి అని కాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ఆయన అందించిన సేవలను స్మరించుకోవలసిన బాధ్యత మన అందరిపైన ఉందని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, బీసీ కార్పొరేషన్ ఈడీ బీ.శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారిణి ఎన్.రాజేశ్వరి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి ఎ.విజయ శాంతి, కాకినాడ అర్బన్ తహసీల్దార్ పీవీ సీతాపతి రావు, గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు పెద్ది రత్నాజీ తదితర అధికారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెరవలి మండల జనసేన పార్టీ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి - పిప్పర రవి



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండల జనసేన కార్యకర్తల సమావేశం దీపిక కన్వెన్షన్ నందు డిసెంబర్ 15వ తేదీ శుక్రవారం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం నిర్వహించటానికి కారణం పెరవలి మండల నాయకుల, కార్యకర్తల సమావేశం డిసెంబర్ 17వ తేదీ ఆదివారం 3.30కు పెరవలిలో దీపిక కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగింది అనీ,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిడదవోలు నియోజకవర్గం జనసేన సమన్వయకర్త బివిఎస్ ఎన్‌వి ప్రసాద్ పాల్గొంటారని పెరవలి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పిప్పర రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ గురించి, పెరవలి మండలంలో జనసేన బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన కార్యచరన గురించి చర్చిస్తారని తెలిపారు బీవీ ఎస్ ఎన్ వి ప్రసాద్ కి కానూరు కొండాలమ్మ గుడి వద్ద ఘనస్వాగతం పలకాలని , ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటిపల్లి మురళి, నందిప శ్రీనివాస చక్రవర్తి, చినబాబు, పెరవలి మండల ఉపాధ్యక్షులు చల్లా రాంబాబు, పేనుగుర్తి నాగరాజు, వివిధ గ్రామ అధ్యక్షులు రేలంగి రాజేష్, సంగీత నాగు, నల్లాకుల నాగన్న, వీరవల్లి శ్రీను,గుడాల రంగా,పులిదిండి నాగరాజు, నాగదొర,సత్తిబాబు,నాని , త్రిమూర్తులు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు సిద్ధాంతానికి కట్టుబడ్డా..

## - నిస్వార్థంగా పనిచేస్తా - ఆశయం ఆలోచన కమ్యూనిస్టు పార్టీ కోసమే



**వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్:**కమ్యూనిస్టు సిద్ధాంతాలకు, నిస్వార్థంగా పనిచేసి పార్టీ నిర్మాణమే ఉద్దేశ్యంగా పనిచేస్తున్న సీనియర్ కమ్యూనిస్టు నాయకులు సుబ్బారావు,నీతినిజాయితీకి మారుపేరు! తనకు ఊహ వచ్చిన తర్వాత ఉద్యమం చేపట్టడానికి ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొన్న మృదుస్వభావి సుబ్బారావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో సుమారు 60 ఏళ్లకుపైగా పార్టీలోపనిచేస్తూ కనీసం ఒక్క రూపాయికూడా జీతం తీసుకోని ఏకైక కామ్రేడ్ సుబ్బారావు అంటే అతిశయోక్తి కాదేమో!పని చేయడంలో ఏకాగ్రత! ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్ళడం ఆయన నైజం.ఇప్పటికీ సైకిల్ పై ఉద్యమాలునిర్మించడంలో గ్రామాల్లో పర్యటించడంలో ఇదే స్టైల్ ఆయన కంటిన్యూ చేస్తారు. పరిస్థితినిబట్టి,ప్రాంతాలనుబట్టి, రచన చేసి పాటలురాయడం ట్యూన్స్ కట్టి విప్లవ గీతాలు ఆలపించడంలో ఆయనకు ఆయనే సాటి. నిద్రలేనిరాత్రులు గడుపుతారు,ఆకలినిజైస్తాడు, సైకిల్,పై కానీ, కాలినడకన కానీ,ఎంతదూరమైన అలసట లేకుండా ప్రయాణం చేసే ఏకైక సీనియర్ కమ్యూనిస్టు పార్టీ,కార్యకర్త సుబ్బారావు.నిరంతరం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఏజెన్సీ ప్రాంతంలో సి.పి.ఎం.పార్టీ కోసం నిత్య కార్యకర్తగా పనిచేస్తూ పార్టీలో అందరికీ ఆదర్శ కమ్యూనిస్టుగా ప్రాచుర్యంపొందారు.ఆతరం సుమారు 50 ఏళ్ళువెనక, అప్పటి నుండి ఇప్పటికీ నిత్యం యువకుడిగానే పనిచేస్తూ మచ్చలేని కార్యకర్తగా నిలిచారనడంలో సందేహం లేదు. ఏది ఏమైనా నిజమైన కామ్రేడ్ సుబ్బారావు, ఆశయం,ఆలోచన,తపన,కార్యదీక్ష, చాలా గొప్పది సెల్యూట్ కామ్రేడ్..!


## మనసు చంపుకోలేక.. పోటీని కాదనలేక.. చంద్రబాబు అంతర్మథనం!



**హైదరాబాద్,మేజర్‌న్యూస్ :** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అంతర్మథనంలో పడ్డారా? మనసు చంపుకోలేక.. వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీని తట్టుకోలేక.. ఆయన తర్జన భర్జన పడుతున్నారా? అంటే ఔననే అంటు న్నారు పరిశీలకులు. జనసేన-టీడీపీ పొత్తు ప్రత్యక్షంగా కనిపిస్తోంది. అయితే, వచ్చే ఎన్నికల నాటికి బీజేపీ కూడా కలిసే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. ఇది కూడా వస్తే.. మొత్తం 175 స్థానాలను మూడు పార్టీలూ పంచుకోవాలి.ఇదే జరిగితే.. కొన్ని ముఖ్యమైన నియోజకవర్గాల్లో పార్టీ తరఫున పోటీకి సిద్ధమైన నాయకులను పక్కన పెట్టా ల్సిన పరిస్థితి ఏర్పడింది.
వీరిని కాదనలేక, అలాగని వదులుకోలేక చంద్రబాబు ఇబ్బంది పడుతున్నారు. ఇదాహరణకు.. పుట్టపర్తి నియోజకవర్గాన్ని జనసేన కోరుతోంది. కానీ, ఇక్కడ మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి మంచి స్వింగ్‌లో ఉన్నారు. ఆయనను కాదని జనసేనకు టికెట్ ఇవ్వాలి. ఇక, తాడిపత్రి నియోజకవర్గం జేసీ బ్రదర్స్‌కు ఇచ్చి.. అనంతపురం పార్లమెంటును జనసేనకు ఇవ్వాలనే ప్రతిపాదన ఉంది. ఇది కూడా చంద్రబాబును ఇరకాటంలోనే పడేసింది. రాజమండ్రి రూరల్, సిటీ నియోజకవర్గాల్లోనూ పరిస్థితి ఇలానే ఉంది. ఇక, విజయవాడ పశ్చిమలో జనసేనకు టికెట్ దాదాపు ఖరారైందని అంటున్నా రు. దీంతో ఇక్కడ అప్పుడే అసంతృప్తులు పెల్లుబికాయి. తమకంటే తమకే టికెట్ కావాలని కోరుతున్నా రు. ఇక, మైలవరం టికెట్‌ను మరో ఎంపీ కుటుంబం కోరుకుంటోంది.

కానీ, ఇక్కడ దేవినేని ఉమా ఉన్నా రు. ఇది సొంత పార్టీ వ్యవహారమే అయినా.. ఎంపీ పొరుగు పార్టీవైపు చూస్తున్నారు.మధ్యప్రదేశ్ పోలీసులు ఇక, కీలకమైన పత్తికొండ నియోజకవర్గాన్ని జనసేన కోరుతోంది. కానీ, ఇది టీడీపీ సీనియర్ నాయకుడు కేఈ కుటుంబానికి రిజర్వ్ చేసిన నియోజకవర్గం. కానీ, ఇది జనసేనకు కంచుకోటగా ఉంటుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. అదేవిధంగా నరసాపురం, ఉండి నియోజకవర్గాలు కూడా జనసేన ఖాతాలో నే ఉన్నాయి. వీటిపై కూడా ఒత్తిడి పెరిగింది. అదేసమయంలో విజయవాడ తూర్పులో గద్దె రామ్మోహన్‌ను మార్చకపోతే.. గెలుపు గుర్రం ఎక్కడం కష్టమని పార్టీకి నివేదికలు వచ్చాయి. కానీ ఆయనను కాదంటే.. రెబల్‌గా మారే పరిస్థితి ఉంది. ఇలా.. దాదాపు 40 నుంచి 60 నియోజకవర్గాల్లో తన వారిని కాదనలేక.. అలాగని వచ్చే పోటీని తక్కువగా అంచనా వేయలేక.. చంద్రబాబు సతమతమవుతున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## మోడీ అంత ధైర్యం చేస్తారా..!?



**ఢిల్లీ,మేజర్‌న్యూస్ :** దేశానికి ప్రధాని అయినా ఎక్కడో ఏదో ఒక లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలవాల్సిందే. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్. అయితే ఆయన తొలిసారి లోక్ సభకు పోటీ చేసినపుడు గుజరాత్ తో పాటు ఆ రాష్ట్రం వెలుపల కూడా పోటీ చేశారు. అలా వారణాసిలో గెలిచిన ప్రధాని దానికి తన సొంత నియోజకవర్గం గా భావించి అదే ఖరారు చేసుకున్నారు. 2019 ఎన్నికల్లోనూ ఆయన వారణాసి నుంచి పోటీ చేసి బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచారు.అలా ప్రధాని యూపీకి చెందిన ఎంపీగా ఉన్నారు. దేశంలో అత్యధిక లోక్ సభ సీట్లు ఉన్నది యూపీలోనే. అలా ఆ రాష్ట్రాన్ని ప్రభావితం చేసే ఉద్దేశ్యంతో మోడీ యూపీని స్థావరంగా చేసుకున్నారు. అయితే 2024 ఎన్నికల్లో ప్రధాని దక్షిణ భారతం వైపు చూస్తున్నారు అని అంటున్నారు. ఈ రోజుకు చూస్తే సౌతిండియాలో బీజేపీకి ఏ రాష్ట్రంలోనూ అధికారం లేదు.అదే కాంగ్రెస్ కి కర్నాటక తెలంగాణా చేతిలో ఉన్నాయి. సౌత్ మొత్తం 129 ఎంపీ సీట్లు ఉన్నాయి. బీజేపీ మళ్లీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే సౌత్ చాలా ముఖ్యం. 2019లో కర్నాటక పాతిక సీట్లు ఇచ్చి బీజేపీని నిలబెట్టింది. ఆ తరువాత తెలంగాణాలో నాలుగు దక్కాయి. తమిళనాడులో ఒకటి వచ్చింది.అంటే టోటల్ గా ముప్పయి ఎంపీ సీట్లు వచ్చాయి. ఈసారి అదే నంబర్ తో ఎంపీ సీట్లు తెచ్చుకోవాలన్నది బీజేపీ ఆలోచన. అయితే కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. కాబట్టి మెజారిటీ సీట్లు ఆ పార్టీకి దక్కుతాయని అంటున్నారు. మరి అక్కడ కొరత పడిన సీట్లను ఎక్కడ భర్తీ చేసుకోవాలి అంటే తెలంగాణాయే బీజేపీకి ఆశగా ఉంది. అయితే తెలంగాణా చిన్న రాష్ట్రం. అక్కడ 17 ఎంపీ సీట్లు మాత్రమే ఉన్నాయి. పైగా అక్కడ కూడా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వచ్చే ఎన్నికల్లో అదే ఊపు కాంగ్రెస్ కంటిన్యూ చేతే బీజేపీకి కేంద్రంలో పోటీగా కాంగ్రెస్ మారుతుంది. దాంతో బీజేపీ కాంగ్రెస్ ని కట్టడి చేయడానికి ఒక కొత్త వ్యూహం రూపొందిసోంది. ఈసారి ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణా నుంచి పోటీ చేయడమే ఆ వ్యూహం. దాని కోసం తెలంగాణా బీజేపీ ఒక ప్రతిపాదనను ప్రధాని ముందు పెట్టిందని అంటున్నారు. తెలంగాణాలో మల్కాజ్ గిరి సీటు నుంచి లోక్ సభకు ప్రధాని నరేంద్ర మోడీ పోటీ చేయాలని బీజేపీ నేతలు కోరుతున్నారు. ఇక చూస్తే మొత్తం 17 ఎంపీ సీట్లలో కనీసంగా పది అయినా గెలవాలని బీజేపీ చూస్తోంది. దాంతో ప్రధాని మోడీ మల్కాజ్ గిరిలో పోటీ చేస్తే ఆ ప్రభావం కచ్చితంగా మొత్తం తెలంగాణా మీద పడుతుందని భావిస్తున్నారు. పైగా మల్కాజ్ గిరిని మినీ ఇండియాగా భావిస్తారు. అక్కడ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఉంటారు. అది బీజేపీకి బాగా ఉపయోగపడుతుంది అని అంటున్నారు. ఈ నేపథ్యంలో మోడీ మల్కాజ్ గిరిలో పోటీకి ఓకే అంటారా అన్నది ఒక చర్చగా ఉంది. ప్రధాని అంతటి సాహసం చేస్తారా అన్నది కూడా అంతా ఆలోచిస్తున్న విషయం. ఎందుకంటే బీజేపీకి తెలంగాణాలో బలం ఉన్నా అది పరిమితం. పైగా ప్రధాని వంటి వారు పోటీ చేస్తే సేఫ్ జోన్ చూసుకుంటారు. మోడీని తెచ్చి పోటీకి పెడితే అక్కడ బీజేపీ గట్టిగా లేకపోతే లేనిపోని ఇబ్బందులు వస్తాయి అంటున్నారు.అయితే శాసనసభ ఎన్నికల్లో బీజేపీకి డబుల్ డిజిట్ తెప్పించలేకపోయిన లోకల్ లీడర్స్ ఇపుడు ప్రధాని మోడీ చరిష్మా అంటూ ఆయన మీద భారం మోపి ఆ విధంగా గెలవాలని చూస్తున్నారు అని అంటున్నారు. వ్యూహం మంచిదే కానీ బెడిసి కొడితేనే చిక్కులు అంటున్నారు. ఇక కాంగ్రెస్ గ్రౌండ్ లెవెల్ లో స్ట్రాంగ్ గా ఉంది. బీఆర్ ఎస్ కూడా సిటీలలో పటిష్టంగా ఉంది. మరి ఆ రెండు పార్టీలను కొట్టాలంటే మోడీ రావాలని బీజేపీ అంటోంది కానీ ఆ విధంగా చేయడం వల్ల ప్లస్ ఎంతవరకూ అన్నదే చూడాల్సి ఉంది.

## పాలిటిక్స్‌లో చెప్పడమే కాదు ఒప్పించడమూ తెలియాలి పవనూ...!

**హైదరాబాద్,మేజర్‌న్యూస్ :** తాంబూలాలిచ్చేశాను.. అన్నట్టుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యవహరిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. టీడీపీతో పొత్తు పెట్టుకున్న తర్వాత.. ఆయనపైనే ఆశలు పెట్టుకుని.. పవన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని అనుకుని.. కలలు కన్న అనేక మంది నాయకులు.. కార్యకర్తలు, అభిమానులు హర్టయిన విషయం తెలిసిందే. దీనిని పవన్ కూడా ఒప్పుకొన్నారు. ఇటీవల విశాఖలో నిర్వహించిన సభలో ఈ విషయాన్ని కూడా చెప్పారు.మరిఇలా.. ఆయనపై అనేక ఆశలు పెట్టుకున్న అభిమానులు, నాయకులు, పార్టీ ముఖ్య నేతలను అనునయించాల్సిన పవన్.. కేవలం .. వారికి కొన్ని సూచనలు..సలహాలు ఇచ్చేసి తన పని అయిపోయినట్టుగా చేతులు దులుపుకొన్నారనే టాక్ వినిపిస్తోంది. ఫలితంగా పార్టీలో నాయకులు రాజీనామాల బాట పట్టారు. ఉమ్మడి తూర్పు, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లోని అనేక మంది నాయకులు గత రెండు రోజుల్లో రాజీనామాలు చేశారు. వీరంతా .. జనసేన సొంతగానే పోటీ చేస్తుంది.. పవన్ సీఎం అవుతారని భావించిన వారే. అయితే.. టీడీపీతో జనసేన పొత్తు పెట్టుకుంది. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో ఎన్ని సీట్లలో జనసేన పోటీ చేస్తుందో తెలియదు.

అంతేకాదు.. పవన్ సీఎం ఆశలు కూడా నెరవేర బోవని స్పష్టమవుతోంది. ఈ విషయా న్ని నాయకులకు చెప్పడంలోనూ.. వారి మనసులు శాంత పరచడంలోనూ పవన్ విఫలమవుతున్నారనేది ప్రధాన చర్చ. వాస్తవానికి ఈ విషయాన్ని పవన్ ప్రస్తావిస్తున్నారు. ఎక్కడ సభ పెట్టినా.. సమావేశం నిర్వహించినా.. ఆయన పదవులపై ఆశలు వద్దని చెబుతున్నారు. ఇక, పార్టీకి మరో పాతికేళ్ల ప్రస్థానం కూడా ఉందని చెబుతున్నారు. కానీ, ఇతమిత్థంగా ఎవరైతే.. ఆయనపైనా.. పార్టీపైనా ఆశలు పెట్టుకున్నారో.. వారిని ఒక దగ్గరకు చేర్చడం, వారిని మెప్పించేలా తన కార్యాచరణను వివరించడం.. రేపు ఏపీలో టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తే.. తమకు ఒనగూరే ప్రయోజనంపై వివరణ ఇవ్వడం వంటివి చేయడం ద్వారానే ఇప్పుడున్న సమస్య తీరుతుందనేది పార్టీలో జరుగుతున్న చర్చ. కానీ, ఈ విషయంపై పవన్ ఎక్కడా దృష్టి పెట్టినట్టు కనిపించడం లేదు. దీంతో రాబోయే రోజుల్లో మరింత మంది పార్టీని వీడినా ఆశ్చర్యం లేదని అంటున్నారు పరిశీలకులు.